సూర్య
నేటి దినపత్రిక
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,14 ఫిబ్రవరి 2024



## జేఈఈ మెయిన్స్ ఫేస్ 1 ఫలితాలలో ఎన్ఆర్ఐ విద్యార్థుల ప్రతిభ



**ఏలూరువిద్యావిభాగం,మేజర్‌న్యూస్:** జాతీయస్థాయిలో ప్రకటించిన 2024 జేఈఈ మెయిన్స్ ఫేస్ 1ఫలితాలలో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ఎన్ఆర్ఐ కళాశాల సీఈవో వి.తులసీరామ్ మంగళవారం మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సీఈవో మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ ఫేస్ 1ఫలితాలలో ఏలూరు ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు జె.జగన్నాథ సూరి 99.85శాతం ఎం.వెంకట నాగరోహిత్ 99.81శాతం, 70 మంది విద్యార్థులు 90శాతం పైబడిన ఫలితాలు సాధించిన విద్యార్థులు ఏలూరు ఎన్ఆర్ఐ కళాశాల నుండి ఉన్నారని ఆయన తెలిపారు. తమ కళాశాలలో అనుభవం తోపాటు అంకితభావం గలసీనియర్అధ్యాపకుల వివరనాత మాకమైన బోధనవిద్యార్థుల కృషితో ఈఅద్భుత ఫలితాలు సాధించామని ఆయన పేర్కొన్నారు. అనంతరం తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.కనకరత్నం,మురళీకృష్ణ,కే.ప్రభాకర్‌రావు,ఎస్.సత్యనారాయణ,సిహెచ్.శివ కుమార్,ఏవోలుకె.మల్లికార్జున రావు,వీ.రాట్నాలు,ఎస్.రామాంజనేయులు, నాగరాజు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన వాయిదా

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 14వ తేదీ బుధవారం భీమవరంలో జరగాల్సిన పర్యటనవాయిదాపడింది.తిరిగిఎప్పుడు నిర్వహిం చేది తర్వాత వెల్లడిస్తామని జనసేన నాయకులు తెలిపారు. భీమవరంలోని జువ్వలపాలెంలో పవన్‌కళ్యాణ్ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారని, జనసేన-టిడిపి నేతలతో సమావేశమవుతారని తొలుతప్రకటించారు.అయితే ఆర్అండ్‌బి శాఖ అధికారులు పవన్‌కళ్యాణ్ ప్రయాణించే హెలికాప్టర్‌కు అనుమతులు లేవని చెప్పినట్టు సమాచారం. హెలిపాడ్‌లో దిగడానికి సాంకేతిక కారణాలు ఉన్నాయని చెప్పినట్టు తెలిసింది. దీనితో ఆయన పర్యటన వాయిదా పడింది.

# ఇంతకీ మన పార్టీకేనా? సీటు !



**ఉత్కంఠతతో ఎదురు చూస్తున్న టిడిపి- జనసేన నేతలు**

**బిజెపి వైఖరి ఏమిటో ? అర్థం కాక సతమతం**

**ఏలూరు, సూర్య బ్యూరో :** రాబోయే సాధారణ ఎన్నికల్లోపార్టీల మధ్య పొత్తులు, ఎత్తులు, రకరకాల వ్యూహాలు కొన్ని పార్టీల ప్రథమ శ్రేణి నాయకులకే అర్థం కాని పరిస్థితి నెలకొంది. ద్వితీయ శ్రేణి నాయకుల్లో గందరగోళ వాతావరణం కనిపిస్తోంది. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 4 రిజర్వుడు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. చింతలపూడి (ఎస్సి)లో కంభం విజయరాజు, పోలవరం(ఎస్‌టి)లో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు భార్య తెల్లం రాజ్యలక్ష్మి, గోపాలపురం (ఎస్సి)లో రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనిత,కొవ్వూరు(ఎస్సి) ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అభ్యర్థులుగా ప్రకటించింది. వారు ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లారు. అయితే తెలుగుదేశం పార్టీ జనసేన తో పొత్తు కారణంగా సీట్ల సర్దుబాటులో జాప్యం జరిగింది. దీనికితోడు ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి బిజెపి పెద్దలతో సమావేశం కావడంతో సీట్ల సర్దుబాటు మరింత జఠిలమైంది. జాప్యం కూడా జరిగింది. ఇప్పటికే అధికార వైసీపీ 6 ఆరుసార్లు జాబితాలు ప్రకటించడం, అందులోనూ గోదావరి జిల్లాలో పెద్దగా మార్పులు ఉండవు అంటూ ఆ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి గతంలోనే ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీ ప్రచారంలో ముందుంది. కానీ టిడిపి జనసేన నియోజకవర్గ ఇన్చార్జిల్లో ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది. వారి అనుచర గణంలో అయోమయ పరిస్థితి కనిపిస్తోంది. రోజుకొక మీడియాలో ఫలానా వారికి, ఫలానా పార్టీకి, ఫలానా సీటు ఖరారు అయిందంటూ వార్తలు రావడంతో వారు సంబరాల్లో మునిగిపోగా, మిగిలిన పార్టీ వారిలో అయోమయ వాతావరణం నెలకొంటోంది. చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎప్పుడు అభ్యర్థులను ప్రకటిస్తారా? అని అటు టిడిపి ఇటు జనసేన పార్టీల నేతలు ఎదురుచూస్తున్నారు. మరోవైపున బీజేపీ కూడా కలిసి వస్తుందా? వారికి ఎన్ని సీట్లు? కనీసం ఒక సీటైన కేటాయించాలి కదా? ఎంపీ సీటు సంగతి ఏమిటి? అంటూ రకరకాలుగా టిడిపి జనసేన నేతలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పార్టీ అగ్ర నాయకులు ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అభ్యర్థులను త్వరగా ప్రకటించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజా ప్రతినిధులను

# భాగస్వాములను చేయాలి

- కార్యక్రమాల అమలులో స్థానిక నేతలకు సమాచారం ఇవ్వాలి
- జడ్పీ సమావేశంలో చైర్ పర్సన్‌పద్మ శ్రీ ప్రసాద్, జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలనీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ అధ్యక్షులు ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలోజిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసు బాబు),పశ్చిమగోదావరి జిల్లా రెవిన్యూ అధికారి నారాయణ రెడ్డి,జిల్లాపరిషత్ సీఈఓ కె.సుబ్బా రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మండల పరిధిలో జరిగే పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలోస్థానిక ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచి వంటి స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాల న్నారు.స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారలోపం జరిగినట్లు ఫిర్యాదులు వస్తే సదరు అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సభ్యులు తెలియజేసిన సమస్యలపై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ స్పందిస్తూవేలేరుపాడు మండలంలోని రేపాకగొమ్ము, తోటకూరగొమ్ము,దాచారం,కొయిదా,తదితర గ్రామాలలో తాగునీటి సమస్యకు మంచినీటి బోర్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో రోడ్లకు మరమ్మతులు చేయాలనీ అధికారులను ఆదేశించారు. జలకళ బోర్లు ఏర్పాటు, ఇళ్ల స్థలాల మంజూరు, నాడు,నేడు పనుల ప్రగతి,తదితర అంశాలపై సభ్యులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించి పూర్తి చేసిన పనుల బిల్లులను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలనీ అధికారులను ఆదేశించారు. పేదల ఇళ్ల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు మంజూరు అయినవెంటనే పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాలో జగనన్న భూహక్కు,భూసర్వే కార్యక్రమం కింద అధునాతన పద్దతిలో డ్రోన్ల ద్వారా రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టామని, సదరు జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, పశ్చిమ గోదావరి జిల్లా రెవిన్యూ అధికారినారాయణరెడ్డి,డిఆర్‌డిఏపీడీ విజయరాజు ,గృహనిర్మాణ శాఖ పీడీ కె.రవికుమార్,వ్యవసాయశాఖాధికారివై.రామ కృష్ణ,ఇరిగేషన్, పంచాయతీ రాజ్,ఆర్ డబ్ల్యూఎస్,ట్రాన్స్కో సూపెరిం టెండింగ్ ఇంజినీర్లు శ్రీనివాసరావు, కేదారేశ్వరరావు,సత్య నారాయణ, సాల్మన్ రాజు,డిఎంహెచ్ఓడా.శర్మిష్ఠ,డ్వామాపీడీఏ.రాము, జెడ్పిటీసిలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా అడుసుమిల్లి రాము



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా మదినేపల్లి మండలం గురజ గ్రామానికి చెందిన అడుసుమిల్లి రామకృష్ణ (రాము) కు ఈ విభాగం జిల్లా అధ్యక్షులు కేకే బాబు నుండి నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆటపాక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర విభాగ ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహనరావు , నాయకులు పెనుమత్స వెంకటశ్వరాజు , చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి , పెనుమత్స త్రినాధరాజు , వీరబత్తిన సుధ , తదితరులు పాల్గొని అభినందించారు.

## ఆడుదాం ఆంధ్ర క్రికెట్ ఫైనల్స్‌లో ఏలూరు జట్టు ఘన విజయం



**ఏలూరు కార్పొరేషన్,మేజర్ న్యూస్:** గ్రేటర్ విశాఖపట్నంలో జరిగిన ఆడదాం ఆంధ్ర క్రికెట్ ఫైనల్స్ పోటీలో ఏలూరుజట్టు ఘనవిజయం సాధించింది. విశాఖ వేదిక గా జరిగిన ఆడదాం ఆంధ్రఫైనల్ మ్యాచ్లో విశాఖజట్టు 20 ఓవర్లకు గాను 128 పరుగుల చేయగా 15 ఓవర్లు మూడు బంతుల్లోనే చాకచక్యంగా సిక్సర్ వేసి లక్ష్యాన్ని చేదించిన ఏలూరు ఫిరంగుల దిబ్బ 23వ డివిజన్ కార్పొరేటర్ కలవకొల్లుసాంబజట్టు గెలుపొం దారు. ఈ సందర్భంగా ఏలూరు శాసనసభ్యులు ఆళ్ళనానితో పాటు జిల్లా అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు అభినందనలు తెలిపారు.

## వైసీపీ నేత కరేటి గోవిందరాజులు మృతి పార్టీకి తీరనిలోటు

**: ఎమ్మెల్యే డిఎన్ఆర్**



**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు , మండల వ్యవసాయసలహా మండలి చైర్మన్ ,మాజీ సర్పంచ్ కరేటి గోవిందరాజులు అకస్మిక మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని బొమ్మినం పాడు సర్పంచ్‌గా పనిచేసిన గోవిందరాజులు వైసిపిలో క్రియాశీలకంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. నియోజకవర్గంలో బీసీ నాయకుడిగా సుపరిచితుడు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా విద్యాభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా రైతులకు విశేషసేవలందించారు.

ఇతనికి భార్య ,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఎమ్మెల్యే డిఎన్ఆర్ తోపాటు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , డిఎన్ఆర్ తనయులు వినయ్ కుమార్, శ్యామ్‌కుమార్ , వైస్ ఎంపీపీ లు చొపర్లసునీత,రాచూరిరాధ,వైసిపి నాయకులు,కార్యకర్తలు నివాళులర్పించారు.

# ఇసుక ర్యాంప్‌ల వద్ద కట్టు దిట్టమైన చర్యలు

**-సిద్ధాంతం,నడిపూడిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** పెనుగొండమండలం సిద్ధాంతంలో2, నడిపూడిలో 2ఇసుక ర్యాంప్ లనుసెబ్ అడిషనల్ ఎస్పీ ఏటివి రవికుమార్,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పరిశీలించారు. ఆచంట మండలం కోడేరు, కరుగోరుమిల్లి గ్రామాల్లో 2 ఇసుక ర్యాంప్‌లను అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2 మండలాలలో 6ఇసుక త్రవ్వకాలు పున: ప్రారంభించుటకు పర్యావరణ అనుమతులు కోసం దరఖాస్తు చేయడం జరిగిందని అన్నారు. ఈలోగా ఇసుకు అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా జరుగుతున్నాయో లేదో అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఆమె తెలిపారు. అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఎటువంటి మిషనరీలు గాని యంత్రాలు గాని లేవని స్వయంగా పరిశీలించడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ ర్యాంప్‌లవద్దఎటువంటిరవాణా గాని, త్రవ్వకాలుగాని జరగకుండా చూడాలని కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.జిల్లా కలెక్టరు వెంట ఎఎస్పి ఏటివికుమార్,ఆర్డీవోయం.అచ్యుత అంబరీష్,జలవనరుల శాఖ యస్ఇ శ్యామ్ ప్రసాదు,కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, గోదావరిరివర్‌కన్వర్జెటరు,ఇఆర్.కాశీ విశ్వేశ్వర రావు, ఇన్చార్జి తహశీల్దార్లు వి.అన్నపూర్ణ, డి.సుగుణ సంధ్య,నీటి పారుదల ,మైన్స్,కాలుష్య నియంత్రణ,రెవిన్యూ,పోలీసు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

**ఎంపీపీ రామారావు ఎంపీపీ**

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** మండలాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గంజిమాల రామారావు పేర్కొన్నారు. మండలంలో కన్నాపురం గ్రామంలో7,50,000 లక్షల రూపాయల విలువ గల మండల పరిషత్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రహదారులకు రామారావు భూమి పూజ చేసి పనులు ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని,ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉప్పల పద్మ, ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ మెంబర్లు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా దానకర్ణుడు అద్దేపల్లి - ఎమ్మెల్యే నిమ్మల

**20 మంది దివ్యాంగులకు ఉచిత ట్రై సైకిళ్లు పంపిణీ, రక్తదాన శిబిరం.**

**ఘనంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవం**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** విద్యదాన కర్ణుడు అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి అని అటువంటి వారి గురించి భవిష్యత్ తరాలకు తెలవాలన్న ఉద్దేశంతోనే ఏడాది పాటు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. సమాజంలో దాతృత్వంలో ఆర్యవైశ్యులే అగ్రస్థానమని అ కోవకు చెందిన అద్దేపల్లి అందరి హృదయాల్లో చిరస్మరణీయులన్నారు.పాలకొల్లులో శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రతినెల జరిగే అద్దేపల్లి జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అద్దేపల్లి విగ్రహానికి ఎమ్మెల్యే రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ లు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సేవా కార్యక్రమంలో భాగంగా 20 మంది దివ్యాంగులకు ట్రైసైకిలను ఉచితంగా పంపిణీచేశారు.రక్తదానశిబిరం నిర్వహించా రు.అద్దేపల్లి గురించి ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లులో ఆనాడు ఇంటర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రైస్ మిల్లును సైతం అమ్మిఅవసరమైన స్థలం సమకూర్చిన విద్య దాతగా అభివర్ణించారు. ఒకప్పటి పూలపల్లి షుగర్ ఫ్యాక్టరీ ఆయన వల్లనే వచ్చిందన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలోమున్సిపల్ చైర్మన్ గా అద్దేపల్లి క్విట్ ఇండియా ఉద్యమానికి మద్దతుగా మున్సిపల్ తీర్మానం చేసినందున ఆయన కౌన్సిల్ ను బ్రిటిష్ పాలకులు రద్దు చేసినా ఎదురు నిలబడిన పోరాటయోధుడని ఎమ్మెల్యే నిమ్మల తెలిపారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో కలిగించేందుకు పాలకొల్లు పర్యటనకు వచ్చిన గాంధీజీ వంటి ఎందరో నాయకులకు బాసటగా నిలిచిన అద్దేపల్లి పేరు పాలకొల్లు పేరు ఉన్నంతకాలం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పాలకొల్లు శాసన సభ్యునిగా ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. ధర్మారావు ఆధ్వర్యంలో అద్దేపల్లి జయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అద్దేపల్లి మనవడు మోహన్ దాస్, చవాకుల కుమార్, రేపాక వీర్రాజు, సలాది శ్రీనివాస రామానుజన్, కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరిలను ఎమ్మెల్యే రామానాయుడు సత్కరించారు. సభలో వంగా నరసింహారావు, జనసేన జిల్లా కార్యదర్శి బోనం చినబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ది, ఎంఈఓ గుమ్మళ్ళ వీరస్వామి, బిజెపి పట్టణ అధ్యక్షుడు జక్కంపూడి కుమార్, కోలాటి పెద్దిరాజు, తదితరులు అద్దేపల్లి గురించి మాట్లాడారు. కార్యక్రమంలో రేపాక ప్రవీణ్ భాను, మాటూరి వీర వెంకట నరసింహమూర్తి, శ్రీకాకొల్లు కామేశ్వరరావు, ముచ్చర్ల సత్యనారాయణ, జీవి, పెచ్చెట్టి బాబు, బోనం మునుసుబు, కొమ్ముల మురళీకృష్ణ పాలవలస తులసిరావు, కోడి విజయభాస్కర్, మేడిశెట్టి కేశవ, పీతలశ్రీను, కొలుకులూరి జయప్రకాష్, పాముల రజిని, కొండ్రెడ్డి సూరిబాబు, నెక్కంటి ఆదినారాయణ, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం విద్యార్థి కావలి హస్వంత్‌కు జాతీయస్థాయి ర్యాంక్



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణానికి చెందిన 23వ వార్డు కౌన్సిలర్ కావలి రామ సీత, నానిల కుమారుడు హాశ్వంత్ జేఈఈ మెయిన్-2024 ఫలితాలలోజాతీయస్థాయి ర్యాంకును పొందాడు. జనవరి 24 నుంచి ఫిబ్రవరి1వరకు నిర్వహించిన ఈ పరీక్షకు 12,95,617మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 12,25,529 మంది హాజరయ్యారు. సోమవారం ఎన్‌టిఏ ఫైనల్‘కీ’ విడుదలలో కావలి హాశ్వంత్ టాపర్గా నిలిచారు. 99.4 మార్కులు సాధించారు. హాశ్వంత్ ఒకటి నుంచి ఏడవ తరగతివరకు సికిలి స్కూల్లో, ఏడు నుండి పది వరకు చైతన్య లో విద్యాభ్యాసం చేశారు. ప్రస్తుతం రాజమండ్రి తిరుమలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు.ఈ సందర్భంగాహస్వంత్ తల్లిదండ్రులు నాని రామ సీతలు మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేస్తున్నాడని, జాతీయస్థాయిలో ర్యాంకు సాధించడం తమ కుటుంబానికేకాకుండా నరసాపురం ప్రాంతానికే గర్వకారణం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ చీఫ్విప్‌ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, కామన నాగిని తదితరులు అభినందించారు.

## ఆడుదాం ఆంధ్రాలో ఏలూరు బ్యాట్మెంటన్ టీమ్‌కు మొదటి స్థానం



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి పోటిలో ఏలూరు జిల్లాకు చెందిన బ్యాడ్మింటన్‌టీమ్ మొదటి స్థానందక్కింది. మూడు లక్షల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగాక్రీడాకారులనుజిల్లాకలెక్టర్‌వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ప్రత్యేకంగా అభినందించారు.

## రామ్మోహన్ నాయుడుచే మందులు అందజేత



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నరసాపురానికి చెందిన పెరాలసిస్ పేషంట్స్ చేగొండి నాగ శ్రీనివాస్ శీల్ల నరసింహారావు లకు, రోడ్డు ప్రమాదంలో గాయపడి లేవలేని స్థితిలోఉన్నసయ్యద్ అహ్మద్‌కు, సీతారామపురానికి చెందినలివర్‌ప్రాబ్లంతో బాధపడు తున్న మెరిపే మోజేష్‌కు అవసరమైన మందులను అందజేస్తున్నా రు. అందులో భాగంగా ఈ నెల కు సంబంధించిన మందులను మంగళవారం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొవ్వలి యతిరాజా రామ్మోహన్‌నాయుడు ఆయన నివాసంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి మూర్తి,రేవు పద్మారావు, గుడాల నాని,ఏ వి ఆర్,నండా రామకృష్ణ, బర్రి మురళి తదితరులు పాల్గొన్నారు.

## కవన పోటీల్లో ఉత్తమ విజేత డా.బాలచందర్ సాదే

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేయుచున్న సాహిత్య సంస్థ తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల శతాధిక కవి సమ్మేళనంలో పెనుగొండ యస్‌వికె పి అండ్ పి.వి.జూనియర్ కళాశాల తెలుగు విభాగాధిపతి,కవి డా.బాలచందర్ రాసిన గేయ కవిత ఉత్తమ కవితగా ఎంపికైంది.

## రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** రహదారి భద్రత,ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి ఒక్కరూ విధిగా పాటించిన నాడే ప్రమాదాలను నివారించవచ్చునని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంతకుమారి అధ్వర్యంలో మంగళవారం జంగారెడ్డిగూడెం నవ భారత్ పామాయిల్ పరిశ్రమ నందు ట్రాక్టర్, లారీ డ్రైవర్లకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణం చాల విలువైనదని,అతివేగం,అవగాహన లోపం,నిర్లక్ష్యం వలన ప్రాణాలు కోల్పోవడంతో పాటు వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వి.ఎల్.ప్రవీణ, నవ భారత్ పామాయిల్ పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ పెదవేగి మండల శాఖ ఎన్నిక



**పెదవేగి, మేజర్‌న్యూస్:**స్థానికసంఘంకార్యాలయంలో మంగళ వారం ఎపిటిఎఫ్ పెదవేగిమండలశాఖఎన్నికలునిర్వహించటం జరిగింది. మండల శాఖ గౌరవాధ్యక్షునిగా వీరంకి శ్రీనివాస్, మండల అధ్యక్షులుగా ఎంవి. కృష్ణారావు ప్రధాన కార్యదర్శిగా డి.బాలాంజనేయులు , ఉపాది ధ్యక్షులుగా ఎండివి ప్రసాద్, చెన్నమ్మ కార్యదర్శులుగా కొలకలూరి శ్రీనివాస్ కె.కిరక్మయి ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మేకా రంగమ్మ గారు కార్యవర్గ సభ్యులుగా హెచ్.ఎం శ్రీదేవి, ఎన్‌సిహెచ్ శ్రీదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి బి. ఎ.సాల్మన్ రాజు ,ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా అధ్యక్షులు తాళ్ళూరి రామారావు, ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రెడ్డి దొర వ్యవహరించారు.

# అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎమ్మెల్సీ జయ మంగళ





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** నా అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతే ప్రధాన లక్ష్యంగా వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకాలు చెప్పిన సమయానికి అందిచారు. సరిగ్గా 2019 ఎన్నికలకు ముందు వరకు రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళల పరిస్థితి అగమ్యగోచరం ఉంది, డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ గద్దెనెక్కాక ఆ హామీని తుంగలో తొక్కారు. దీంతో ఆ సంఘాలన్నీ అప్పుల్లో కూరుకుపోయాయి. వీరి దుస్థితిని తన పాదయాత్రలో గమనించిన వైఎస్ జగన్ రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళలకు హామీ ఇచ్చి 'ఆసరా' పథకం నాలుగు విడతల్లో చెల్లిస్తామని చెప్పి సంపూర్ణంగా అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రోజు కైకలూరులోని వైస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌లో జరిగిన 4వ. విడత వైస్సార్ ఆసరాలి విడుదల కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కార్యక్రమునకు ముఖ్యఅతిధిలుగా శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (DNR), శాసన మండలి 13/02/2024 నా అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతే ప్రధాన లక్ష్యంగా వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకాల చెప్పినట్లు చెప్పిన సమయమునకు అందిచారు. సరిగ్గా 2019 ఎన్నికలకు ముందు వరకు రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళల పరిస్థితి అగమ్యగోచరం ఉంది, డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ గద్దెనెక్కాక ఆ హామీని తుంగలో తొక్కారు. దీంతో ఆ సంఘాలన్నీ అప్పుల్లో కూరుకుపోయాయి. వీరి దుస్థితిని తన పాదయాత్రలో గమనించిన వైఎస్ జగన్ గారు రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళలకు హామీ ఇచ్చి 'ఆసరా' పథకం నాలుగు విడతల్లో చెల్లిస్తామని చెప్పి సంపూర్ణంగా అందించిన ఘనత మన జగన్ గారిదని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (DNR) పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం కైకలూరులోని వైస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్ లో జరిగిన 4వ విడత వైస్సార్ ఆసరా విడుదల కార్యక్రమునకు ముఖ్య అతిధిలుగా శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డికి, మనమందరం అండగా నిలబడి ఆశీర్వదించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులచే ప్రదర్శించ బడిన నవరాత్నాల నాటకం మహిళలందరూ హర్షించేలాగా చిన్నారులు ప్రదర్శించారు. నాటక రూపకర్తలను ఎమ్మెల్యే డిఎన్ఆర్, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణకలిసి అభినంది ంచారు. అనంతరం 4వ. విడతగా 1391 మంది లబ్ధిదారులకు 11.25 కోట్ల రూపాయల చెక్కును విడుదల చేసి పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలు,నాయకులతో కలసి ముఖ్య మంత్రి చిత్ర చిత్రపటానికి కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అదవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కూరెళ్ల బేబీ, చేబోయిన వీర్రాజు, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, రాష్ట్ర ఎస్సి నాయకులు బొడ్డు నోబుల్, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, జిల్లా వైసిపి కార్యదర్శి మహ్మద్ జహీర్, సోమల శ్యామ్ సుందర్, సర్పంచ్లు తలారి మణిమ్మ, ఉప్పలపాటి నాగమణి, ఏపిఎంలు , సీసీలు, వెలుగు మిత్ర సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు, పాల్గొన్నారు.

## నడి గోదావరిలో ఆగిన ప్రయాణికుల బోటు

### భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు



**వేలేరుపాడు,మేజర్ న్యూస్** : రుద్రంకోట పడవ ప్రయాణం ప్రాణాలతో చెలగాటమే అని ప్రయాణికులు చెబుతున్నారు.కాలం చెల్లిన బోటు వినియోగం వల్ల బోటు ఇంజన్ ఎప్పుడు ఆగిపోతోందో తెలియని పరిస్తితి నెలకొంది.చిమ్మ చీకట్లో సోమవారం రాత్రి కూనవరం రేవు నుండి బయలు దేరిన పడవ నడి గోదావరిలో మరామత్తు కు గురైంది.సుమారు 50 మంది ప్రయాణికులతో నిండు గోదావరి నది లో బయలు దేరిన పడవ ప్రయాణం పడవ రేవు నిర్వహకుల నిర్లక్ష్యం మూలంగా నది మధ్యలో ప్రయాణికుల ఆర్త నాదల నడుమ కొనసాగింది.నది మధ్యలో ఇంజన్ మొరాయించడంతో ప్రయాణికులు భయ భ్రాంతులకు గురైయ్యారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలం లోని రుద్రం కోట గోదావరి రేవు నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం వరకు ప్రయాణికులను దాట వేసేందుకు ప్రభుత్వం బహిరంగ రేవు పాట నిర్వహించింది.ఈ రేవు పాట లో ఒక్క సంవత్సరానికి గాను రేవుపాట దక్కించుకున్న నిర్వాహకులు ప్రభుత్వ రేట్ల ప్రకారం వసూలు చేసుకునే వీలుంది.కానీ ఇక్కడ మాత్రం దానికి భిన్నంగా రేట్లు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.పడవ ఇంజన్ ఎప్పుడు ఎక్కడ ఆగిపోతుందోనిర్వాహకులకు సైతం అంతు చిక్కని పడవ ప్రయాణం పై సంభందిత అధికారులు పట్టిచుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పడవ ప్రయాణం ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నా కానీ అటు వైపు ఏ ఒక్క అధికారి పట్టించుకోక పోవడంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రయాణికులకు లైఫ్ జాకెట్లు ధరింప చేయాల్సి ఉన్నా కానీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు పై సంభందిత అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

ఇక్కడ ఓ ఇంజన్ పడవ ఓ లాంచీ సహాయంతో ప్రయాణికులను దాట వేస్తున్నారు. ఇంజన్ పడవ ఫిట్ నెస్,పడవ నడిపే సరంగుల గురించి అనుమతులు ఉన్నాయా లేవా విచారణ చేపట్టాల్సి ఉంది.ప్రభుత్వం నిర్దేశించిన విది విధానాలలో బాగంగా సరంగు లకు లైసెన్స్ లు కావాల్సి ఉంది.అలాగే రేవులో ధరల పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.నిండు గోదావరిలో కెపాసిటీకి మించి జనాన్ని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.చీకట్లో కూడా పడవ ప్రయాణం కొనసాగించడం సరైందేనా అన్నది అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది.

## విలువలతో కూడిన జీవన విధానం ఆత్మీయ సమ్మేళనం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు నగరంలోని పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి అరటకట్ల రవి మాట్లాడారు. మానవ విలువలు దిగజారిపోతున్న నేటి రోజుల్లో పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయ కమిటీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాల్సి ఉందని అన్నారు ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో సీనియర్ సిటిజన్,95 సంవత్సరాల వయసుగల మీసాల సూర్యనారాయణ, ఆయన భార్య సువ్వాడ సింహాచలం రామారావు లకు పూలదండలు శాలువాలతో సన్మానించారు కుటుంబ విలువలు దిగజారిపోతున్న పరిస్థితుల్లో సువ్వాడ సింహాచలం రామారావు తన భర్త 35 సంవత్సరాలుగా మంచం మీదే ఉన్న అన్ని పరిచర్యలు చేస్తూ ఆదర్శవంతమైన సతీమణిగా నేటి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు అలాగే మీసాల సూర్యనారాయణ నేటికి 95 సంవత్సరాలు వయసు పూర్తి చేసుకుని మంచి ఆరోగ్యంతో జీవించడం కూడా ఎంతో గొప్ప విషయమని అన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయ కమిటీ కన్వీనర్ కంది విశ్వనాథం అధ్యక్షత వహించగా బి సోమయ్య ఈ ఆదిశేషు మంచెల్ల ఇస్సాకు జే గోపి తదితరులు నిర్వహణ బాధ్యతలను చేపట్టారు.

## ప్రయాణాలలో భద్రతే ప్రాణాలకు భరోసా




**పెనుగొండ, మేజర్‌న్యూస్:**స్థానిక ఎస్వికెపి డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్,రవాణా శాఖ ఆధ్వర్యం లో రోడ్ సేఫ్టీ మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. దీనికి ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు అధ్యక్షత వహించి ప్రారంభ ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణాలలో అధిక స్పీడు అవగాహన లేని వాహన డ్రైవింగు ఈగో ఫీలింగ్ లాంటివి ఉండకూడదని సెల్ ఫోన్లు వాహనాన్ని నడుపుతున్నప్పుడు ఉపయోగించ కూడదని, జాగ్రత్తలు పాటించాలని విద్యార్థిని,విద్యార్థులకుసూచించారు.

ఈ సందర్భంగా సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై సంజీవ్ కుమార్ మాట్లాడుతూ 35సంవత్సరాలుగారోడ్ సేఫ్టీ మాసోత్సవాలు జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరూ వారి ప్రయాణాలలో జాగ్రత్తలు పాటించినట్లయితే ఇట్లాంటి మాస ఉత్సవాలు జరుపుకొన క్కరలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రైనింగ్ డైరెక్టర్ జమ్మయ్య,మోహన్ డ్రైవింగ్ స్కూల్‌డైరెక్టర్‌కంబాల మోహన్ ,సీనియర్ ట్రైనింగ్ డైరెక్టర్ ఎం.వాసు,ఎన్ఎస్ఎస్ అధికారులు టి.దివాకర్,ఆర్ఎన్. శ్రీనివాస్‌పి.మీరయ్య,మహేష్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి చేపట్టిన 'పల్లెకు పోదాం' ప్రజల్లో ఆదరణ



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** బిజెపిచేపట్టినచలో అభియాన్ ( పల్లెకు పోదాం) కార్యక్రమానికి ఆదరణ లభిస్తుందని ఆ పార్టీఉంగుటూరు నియోజక వర్గ, ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ,సహ సమన్వయ కర్త వెజ్జు ధర్మారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమడోలు మండలంలో ఆపార్టీ బృందం వెజ్జు ధర్మారావు ఆధ్వర్యంలో పలు గ్రామాలలో పర్యటించింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను,ఎన్నికల గుర్తుల తో కూడిన పత్రాలను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం గల క్యాలెండర్లను పంపిణీ చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రాణి ,గౌటికల వరప్రసాద్ ,ఉయ్యూరు సంజీవరావు ,గంధం భాస్కరరావు పాల్గొన్నారు.

## 27వ వార్డులో డ్రైనేజీ సమస్య

### పరిష్కారానికి వైసీపీ నేత గుడాల గోపి చొరవ



**పాలకొల్లు ,మేజర్‌న్యూస్:** స్థానిక 27వ వార్డులో రోడ్లు డ్రైనేజీ సమస్య ఉందని పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుడాల గోపి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఇక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులుఆదేశించారు,8లక్షల రూపాయల తో రోడ్లు , డ్రైనేజీ పనులను ప్రారంభించిన గుడాలశ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ పాలకొల్లు నియోజక వర్గంలో ప్రజలకు ఏ సమస్య ఉన్న వెంటనే తెలియజేస్తే అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎన్‌వీఎస మధుసూదన్ రావు , కలిగితి వరప్రసాద్ , సంధి బాబి పౌలు, మధుర నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## 11వ వార్డులో స్వల్ప ఉద్రిక్తత

### పోలీసు, రెవిన్యూ అధికారుల చొరవతో సమసిపోయిన వివాదం



**పాలకొల్లు ,మేజర్‌న్యూస్:** పట్టణంలోని 11వ వార్డులో రెండు మతాల మధ్య స్వల్ప వివాదం నెలకొంది. స్థానిక రామయ్య హాలు సమీపంలోని మురుగు కాలవలో దొరికిన అమ్మవారి విగ్రహం ఇందుకు కారణంగా కనిపిస్తోంది. నిన్న మధ్యాహ్నం రామయ్య హాలు ప్రాంతంలో జరిగిన వీరభద్ర స్వామి సంబరంలో ఒక భక్తునికి అమ్మవారి అవహించి తాను మురుగు కాలువలో విగ్రహ రూపంలో ఉన్నట్లు చెప్పారని తెలుస్తోంది. దీంతో భక్తులు అక్కడ వెతికి అమ్మవారి విగ్రహాన్ని గుర్తించారు. అనంతరం గట్టుపై ఉంచి భక్తులు పూజలు ప్రారంభించారు. అనంతరం రాత్రి వేళల్లో గుర్తు తెలియని కొందరు మరో మతానికి చెందిన వ్యక్తులు అక్కడ సిలువ బొమ్మను ఉంచినట్టు తెలుస్తోంది. దీంతో ఇరు వర్గాలకు చెందిన వారు ఘర్షణ పడుతుండగా పోలీసు, రెవెన్యూ అధికారులు రంగ ప్రవేశం చేశారు. మంగళవారం సాయంత్రం ఎట్టకేలకు ఇరువర్గాలను శాంతిప చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## పదహారేళ్లగా నిస్వార్థ ప్రజాసేవ చేస్తున్న గారపాటిని గెలిపించాలి

### ఎంపీగా ఎన్నుకుంటే అవినీతి లేని అభివృద్ధి ఖాయం ... జబర్దస్త్ కళాకారుడు అప్పారావు



**ముదినేపల్లి, మేజర్ న్యూస్:** జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ముదినేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. మంగళవారం ముదినేపల్లి మండలంలోని గురజా, ముదినేపల్లి, సింగరాయపాలెం, అల్లూరు గ్రామాలలో పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గారపాటి చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా చేస్తున్న వివిధ సేవలను వివరించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో సినీ గాయని గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పడి స్థానిక ప్రజలను అలరించారు. తపన ఫౌండేషన్ ద్వారా పదహారేళ్లగా నిస్వార్థంగా సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి ట్యాంకర్లు, మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న బిజెపి నేత గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తారు అని జబర్దస్త్ కళాకారుడు అప్పారావు అన్నారు. బిజెపి పథకాలపై, గారపాటి చౌదరి సేవలపైన పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,మండల అధ్యక్షురాలు సత్యవొలు నాగలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టుమిల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శులు కొల్లిపర నాగరాజు,కరుమూరి వెంకటేశ్వరరావు, శివాలయం చైర్మన్ మీసాల్ రామకృష్ణ, ఓబీసీ మండల అధ్యక్షులు మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కన్నా డబ్బున్న వారు ఎవరైనా ఉన్నారా?

### ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి కామినేని




**కలిదిండి, మేజర్ న్యూస్ :** కలిదిండి మండలం , పడమటపాలెం గ్రామంలో మాజీ మంత్రి డా..కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దవాళ్ళకి పెత్తందారులకు యుద్ధం అని సీ.ఎం జగన్ మోహన్ రెడ్డి అంటున్నారని దేశంలో రాజకీయ నాయకుల్లో ఆయన కంటే డబ్బున్న వారు లేరు అని మండిపడ్డారు. నాలుగు సంవత్సరాలుగా ప్రజలు పడే ఇబ్బందులు , రాజధాని లేని రాష్ట్రం మనదే అని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకపోవడంతో రైతులు నష్టోతున్నారు, కరెంటు బిల్లుల మోత మోగిస్తోంది , నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో అరాచకాలు పెరిపోతున్నాయి అని , సామాజిక న్యాయం పేరుతో బలహీన వర్గాలకు తీవ్ర నష్టం కలుగుతోందని, ఈ దుర్మార్గపు పాలన పోవడం లో ప్రజల పాత్ర ఉండాలని అందరూ కలిసికట్టు గా ఈ అరాచక పాలన మీద పోరాడాలని, మీ అందరికీ అందుబాటు లో నేను ఉంటాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రపక్షాల నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన పనులను పరిశీలించిన బండారు



**మొగల్తూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం దృష్టిలో ఛీఫ్ విప్ ప్రసాదరాజు అని, జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజీ తరలించి, రూ 3,200 కోట్ల అభివృద్ధి అంటూ మోసం చేస్తూ, అబద్ధాలు చెప్పే ఎమ్మెల్యే ను మోసాల ప్రసాదరాజు అని ప్రజలు పిలుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. మొగల్తూరు మండలం లో టీడీపీ హయాంలో శంకుస్థాపన చేసిన కొత్తపాలెం వంతెన, మొగల్తూరు వెంప రోడ్డు ను మంగళవారం పరిశీలించారు. 2018 లో కొత్తపాలెం బేతపూడి వంతెన, మొగల్తూరు వెంప రోడ్డు పరిస్థితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టి కొత్తపాలెం-కంసాలి బేతపూడి ని అనుసంధానం చేస్తూ గొంతేరు డ్రెయిన్ పై వంతెన నిర్మాణానికి ఈ ఏ పి ఫండ్స్ రూ .16.50కోట్లు, మొగల్తూరు వెంప రహదారి కి సి ఆర్ యఫ్ ఫండ్స్ రూ.12.64 కోట్లు కేటాయించి అప్పటి పంచాయతీరాజ్ మంత్రి నారాలోకేష్‌తో 2018లో శంకు స్థాపన చేయించి, పనులు చేపట్టామని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెలిపారు. 2019లో ఎన్నికల రావడంతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో పనులు నిలిపి వేసిందన్నారు. టిడిపి హయాంలో చేపట్టిన పనులు చేయకుండా ఎమ్మెల్యే ప్రసాదరాజు మళ్ళి అదే పనులకు,ఆనిధులతో శంకుస్థాపన లు చేసి 4 ఏళ్ళు దాటినా పనులు మొదలు పెట్టకుండా ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తున్నారని అన్నారు. నిలిచిన పనులు తో అయిదేళ్లుగా ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గొంతేరు డ్రెయిన్ కు వరదలు వచ్చిన సమయంలో ను ఆయకట్టు రైతులు నష్టపోతున్నా ఎమ్మెల్యే ప్రసాదరాజు పట్టించుకోవడం లేదన్నారు. కాలువ అవతల వైపు పొలాలు ఉండటం తో అవతలికి వెళ్ళేందుకు రైతులకు ఇక్కట్లు తప్పడం లేదన్నారు. రోడ్లు నిర్మాణం నిలిచిపోవడంతో పరిసర ప్రాంత ప్రజలు రోజు రాకపోకలకు నరకం చవి చూస్తున్నారు. ఎమ్మెల్యే ప్రసాదరాజు అభివృద్ధి చేశామని చెప్పే మాటలకు క్షేత్రస్థాయిలో జరిగే పనులకు సంబంధం లేదన్నారు. ఈ పనులు పూర్తి చేస్తే చంద్రబాబు నాయుడు కి నాకు ఎక్కడ పేరు వస్తుందని ఉద్దేశం తో పనులు నిలిపివేశారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ను నమ్మే పరిస్థితిలో లేరని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వం




**ఏలూరు మేజర్ న్యూస్:** ప్రజల్ని నిలువు దోపిడి చేస్తున్నది ఈ వైసిపి ప్రభుత్వం అని జగన్ రెడ్డి జైలుకు తప్పించి ప్రజల మధ్యన తిరగడానికి పనికిరాడని జనసేన ఏలూరు ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు.ఈ సందర్భంగా ఏలూరు పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతుఆంధ్రప్రదేశ్లో ఒకతుగ్లక్‌పాలనకొనసాగుతుందని అనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు.ఈ రోజుల్లో సాధారణ పౌరులు గాని మానవులు గాని జీవించేటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదని ఎందుకంటే వ్యక్తులపైన వ్యవస్థలపైన తెలియకుండా అనేక రూపాలలో ప్రజలపై బాదుడు మోపి ప్రజల నడ్డి విరగొట్టే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి పరిపాలనలో మనకు కనిపిస్తుంది దానికి నిదర్శనమే వస్తున్న కరెంటు చార్జీలు అని ఆయన అన్నారు.

**-త్వరలోనే ఏలూరులో పవన్ కళ్యాణ్ రోడ్డు షో,బహిరంగ సభ-**

త్వరలోనే ఏలూరులో పవన్ కళ్యాణ్ రోడ్డు షో అనంతరం బహిరంగ సభ త్వరలో ఏలూరులో జరగబోయే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రోడ్ షో,భారీ బహిరంగ సభకు సంబంధించి రూట్ మ్యాప్ సభ స్థలాన్ని గోదావరి జిల్లాల ఎలక్షన్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ బి.వి.రాఘవయ్య చౌదరి తో కలిసి పరిశీలించిన ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, జనసేన నాయకులు నారా శేషు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు,ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, కోశాధికారి పైడి లక్ష్మణరావు, మీడియా ఇంచార్జీ జనసేన రవి,నాయకులు బోండా రాము నాయుడు, వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్,నూకల సాయి తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ఫలితాలలో సత్తాచాటిన శ్రీ సూర్య ఐఐటి అకాడమీ



**నర్సాపురం,మేజర్‌న్యూస్** :సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫేజ్ 1 ఫలితాలలో శ్రీ సూర్య ఐఐటి జేఈఈ నీట్ అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించారు.ఓపెన్ కేటగిరి విభాగంలో పి.విష్ణుమూర్తి 93.6 శాతం ఏం.భావన 93.4 శాతంజె.ఇవాంజిల్ 92.9 శాతంఎస్సీ విభాగంలో వి. అక్షయ 52 శాతం తో పట్టణంలో జాతీయస్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలతో ర్యాంకులు సాధిస్తున్న శ్రీ సూర్య విద్యార్థినీ విద్యార్థులను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి చంద్రశేఖర్ అభినందించారు, ఈ సందర్భంగా జరిగిన సభలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ సీనియర్ ఆధ్యాపక బృందం సిస్టమేటిక్,అకాడమిక్ ప్లాన్, రెగ్యులర్ ఎగ్జామినేషన్స్ క్రమం తప్పకుండా జరపడం వలన మా విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా మంచి ఫలితాలు సాధిస్తున్నారు అని తెలిపారు, విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపక బృందాన్ని బ్రహ్మాజీ అభినందించారు, ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్ బి.రామచంద్ర రెడ్డి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఫాజల్, డాక్టర్ కె.జానకి రామ్ ,డాక్టర్ వి . ఆర్ ఎస్ కుమార్ ,కె.త్రిమూర్తులు, వేణుగోపాల్ , కె.కరుణ్ కుమార్, జె .సుబ్బారావు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
బుధవారం
14 ఫిబ్రవరి 2024


## పోలవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శిగా కారం ధారయ్య



కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్: పోలవరం నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శిగా కారం ధారయ్యను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కొయ్యలగూడెం మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, మండల సహాయక కార్యదర్శి ఆంజనేయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కారం దారయ్య గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా,ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, బుట్టాయిగూడెం మండల కార్యదర్శిగా కొనసాగుతున్నారని ఆయనపై నమ్మకంతో రాష్ట్ర పార్టీ నాయకులు, జాతీయ పార్టీ నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, ఆయనను పోలవరం నియోజకవర్గ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జమ్మి శ్రీనివాసరావు తెలిపారు. సిపిఐ పార్టీ పేద ప్రజల చేసిన అనేక పోరాటాలలో దారయ్య పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆంజనేయరాజు పేర్కొన్నారు.

## ఎన్నికల విధులు పోలీసులు నిష్పాక్షికంగా నిర్వహించాలి



పెదవేగి,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి,నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ ఆదేశాలపై పెదవేగి శ్రీనివాస కుమార్,పెదవేగి సర్కిల్ పరిధిలో ఉన్న సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని,ప్రజలు ఓటుహక్కునుస్వేచ్ఛగానిర్భయంగా వినియోగించు కునే లాగా ఉద్యోగ నిర్వహణ పోలీస్ అధికారులు నిర్వహించాలని కోరారు. ఇప్పటినుంచి గ్రామాలలో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేసి ప్రజాశాంతికి భంగం కలిగించే వారి పట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని,రాజకీయ పార్టీలకు సిబ్బంది అనుకూలంగా వ్యవహరించరాదని,పోలీసు ఉద్యోగం అనేది ప్రజా సంక్షేమం కొరకు ప్రజల ధనమాన ప్రాణాల రక్షణ కొరకు మాత్రమే ఏర్పాటు చేయబడింది అన్న విషయాన్ని గ్రహించాలని,ఎన్నికల సమయాలలో ఎన్నికల సంఘం నియమించినటు వంటి నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

## ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేకపోతే ఉద్యమబాట

### విలేకరుల సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్



ఏలూరు కార్పొరేషన్,మేజర్‌న్యూస్ :ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేని పక్షంలో బుధవారం 14వ తేదీ నుంచి ఉద్యమ బాట పట్టనున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘ భవనంలో జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్స్ , ఏపీ జిఎల్ఐ, జిపిఎఫ్, డిఏ ఏరియర్స్, 11వ పిఆర్సికి సంబంధించిన ఏరియర్స్ బకాయిలు 23 వేల కోట్లరూపాయలకు పైగాఉన్నాయని వాటిపై నుంచి ఎటువంటి స్పందన లేదని అన్నారు. బకాయిలు చెల్లించని పక్షంలో ప్రభుత్వం పై ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందన్నారు. ఇందుకు అనుగుణంగా ఉద్యోగులు తాలూకా స్థాయిలో జిల్లా స్థాయిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తారని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాని పక్షంలో ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుంటామని హెచ్చరించారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు. జేఏసీ కన్వీనర్ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిక్షించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచిన వంశీకృష్ణ



భీమడోలు, మేజర్‌న్యూస్ : భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కె.వంశీకృష్ణ మంగళవారం వెలువడిన జె.ఇ.ఇ. మెయిన్ పరీక్షల్లో 99.808 పర్సంటేజ్ సాధించి పాఠశాల గౌరవాన్ని పెంచారని పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ తెలిపారు. పదవ తరగతి వరకు మానస పాఠశాలలో చదివిన వంశీకృష్ణ అప్పట్లో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10కి 10 సాధించారని తెలిపారు. వంశీకృష్ణ తల్లితండ్రులు భీమడోలు మండలంలోని వివిధ సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగులు గా పనిచేస్తున్నారు. పరీక్షలలో అత్యధిక పర్సంటేజ్ సాధించిన విద్యార్థిని పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణాలు కాపాడాలి



నూజివీడు,మేజర్‌న్యూస్ : రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాలతో పాటు ప్రయాణికుల ప్రాణాలను కూడా కాపాడినవారవుతారని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి.నాగ మురళి డ్రైవర్లనుద్దేశించి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ ఎస్ శాంత కుమారి అధ్వర్యంలో మంగళవారం నూజివీడు పట్టణంలోని మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్,ఆటో డ్రైవర్లతో కలసి రహదారి భద్రత అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెల్మెట్, సీటుబెల్ట్ ఉపయోగించడం తప్పనిసరి అన్నారు. సామర్థ్యానికి మించి వాహనాల్లో ప్రయాణికులను తరలించిన వారిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. సత్వరమే స్పందించి ప్రమాదానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారిని ఆపద్బాంధవుడిగా గుర్తించి 5 వేల రూపాయలు బహుమతిగాఅందించి,ప్రశంసాపత్రం ఇవ్వబడు తుందని తెలిపారు.

## ఆసరా ద్వారా మహిళలకు లబ్ధి చేకూర్చిన సిఎం



చింతలపూడి,మేజర్‌న్యూస్ : 4వ విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం చింతలపూడి పట్టణంలో మంగళవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ వైసిపి ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్,చింతలపూడి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా సునీల్,కంభం విజయరాజు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం ద్వారా లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలను రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు రాబోయే పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో తమను మహిళలందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎంపీపీ డాక్టర్ రాంబాబు, జడ్పిటిసి నీరజ,మండల సచివాలయాల కన్వీనర్ టి శ్రీనివాసరావు, చింతలపూడి పట్టణ సచివాలయాల కన్వీనర్ నిమ్మగడ్డ దుర్గారావు, చింతలపూడి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు, నాయకులు మిరియాల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: ఆరోగ్య విషయం లో ప్రజలంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బయ్యన గూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి వి.సత్య నారాయణ తెలిపారు. మండలంలో రామనుజపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ బీపీ,షుగర్ ఉన్నవారు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం, షేక్.షాన్ బాషా, బి. రవితేజ, బి. సోమలమ్మ, కె.సంపత్, కె. సుజాత, ఎం. విజయలక్ష్మి, పి. సునీత, ఎస్.కె. షబ్బీర్, షేక్. మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఛలో ఢిల్లీపై నిర్బంధ చర్యలు దారుణం



ఏలూరు,మేజర్‌న్యూస్:రైతులు శాంతి యుతంగా నిర్వహిస్తున్న చలో ఢిల్లీ పై కేంద్ర మోడీ ప్రభుత్వం నిర్బంధ చర్యలకుదిగడందారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఢిల్లీ హర్యానా సరిహద్దుల్లో ఇనుప మేకులు,ముళ్ళ తీగలు,కాంక్రీట్ భారీకేడ్లు,పెద్దఎత్తున పోలీస్ బలగాలు మోహరించి భారత్ పాకిస్తాన్ సరిహద్దు యుద్ధం మాదిరిగా రైతులపై మోడీ ప్రభుత్వం యుద్ధం ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఏలూరు అన్నే భవనంలో మాట్లాడుతూ 3 వ్యవసాయ నల్ల చట్టాలు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు 13 నెలల పాటు నిర్వహించిన ఉద్యమ సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడం వలన మరో దశ ఉద్యమానికి రైతులు సమాయత్తమయ్యారని చెప్పారు. రైతుల డిమాండ్స్ పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో కేంద్ర మోడీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ముగిసిన వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు.



భీమడోలు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అభివృద్ధితో పాటు , సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తూ , వాటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు కోరారు. మండల పరిధిలో వైయస్సార్ అసరా వారోత్సవాల కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి.కార్యక్రమంలోభాగంగా గుండుగొల ను రైతు సహకార వేదిక ఆవరణలో మంగళవారం గుండుగొలను ,కోరుకొల్లు ,లక్ష్మీపురం గ్రామపంచాయతీలకు చెందిన 320డ్వాక్రా సంఘాలకు నాలుగవ విడత ఆసరా రుణమాఫీగా మంజూరైన రూ. 2.03 కోట్లు చెక్కును శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి గుండుగొలను గ్రామ పార్టీ అధ్యక్షులు మరియుగ్రామ ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణ రాజు గుండుగొలను గ్రామ అభివృద్ధికి శాసనసభ్యులు అందజేసిన సహాయ, సహకారాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగా ,ఎంపిపి. కనమాల రామయ్య, గ్రామ సర్పంచ్ కె.లక్ష్మి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ

పెనుగొండ,మేజర్ న్యూస్:-దోమ కాటు చాలా ప్రమాదకరమైంది. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, మెదడువాపు,చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపిస్తాయి. వాటిని తరిమికొట్టాలంటే పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యమవుతుందని పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన జీవి దోమ అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్రువీకరించింది. అనేక మంది దోమకాటుకు గురై విషజ్వరాల బారిన పడుతున్నారని, అందువల్ల దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని నక్కా శ్యామల సోని శాస్త్రి పేర్కొన్నారు.

## సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీలో ఓరల్ అండ్ మ్యాచుల్లో ఫేషియల్ సర్జన్స్ డే వేడుకలు



పెదవేగి,మేజర్‌న్యూస్: ఓరల్అండ్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్స్ డే పురష్కరించుకొని గత వారం రోజులుగా సెంట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ లో నోటి మరియు దవడ శస్త్రచికిత్స విభాగమునందు పలు కార్యక్రమాలను నిర్వహించారు. వాటిలో భాగంగా ఫిబ్రవరి 3వ తేదీన ప్రమాదాలు - జాగ్రతలు సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కాలేజ్ నుందు ప్రొఫిసర్ డా.వంశీ కృష్ణ మరియు వారి బృందంచేప్రమాదాలు - జగ్రత్తలు 'జాగ్రత్తలు గురించి' అవగాహన సదస్సు నిర్వహించబడినది. ఫిబ్రవరి 7వ తేదీన ఆర్ట్ & షార్ట్ ఫిల్మ్ పోటీలను నిర్వహించారు. పిబ్రవరి 8వ తేదీన విద్యార్థులకు పిక్షణరీ పోటీలను నిర్వహించారు. పిబ్రవరి 9వ తేదిన విద్యార్థులకు మధ్య (కంటిన్యూయింగ్ క్యారియర్ ఇన్ దుతురీ ఆఫ్టర్ బిడిఎస్ఇన్ ఇండియా వర్సిస్ అబ్రాడ్)అను అంశంపై చర్చా పోటీలను నిర్వహించారుఫిబ్రవరి 13వ తేదీన, (ఓరల్ & యాక్సిల్లోఫేషియల్ సర్జన్స్ డే రోజు), సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ విద్యార్థులచే శనివారపుపేట నుండి సెంటర్ కాలేజ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కాలేజ్ కరస్పాండెంట్ శ్రీ రెవ. ఫా? మీ సెస్ మరియు ఒమ్ఈఎస్హెచ్ఓడీ డా.వంశీ కృష్ణ రెడ్డి మరియు వైద్య బృందం డా౹౹ఎ కె, శ్రీకాంత్ డా.ప్రవీన్ కుమార్ , డా౹౹ఎ గౌతమ్ , పిడి ఎన్. నల్లయ మరియు పిజి విద్యార్థులు పాలుగున్నారు. కర్యక్రమంలో ప్రమాదాలనునివారించే జాత్రగలనుదారా తెలియ చేసారు. ప్రజలకు కర పత్రాలను పంపిణి, ఉసారు. అదనంతరం కాలేజ్ పైన నిర్వహించబడిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ఇముఖ్యఅతిథైనఅతిథులైనకాలేజ్ ప్రిన్సిపాల్ డా. ఎన్ శ్రీవరాజు, రెవ. ఫా. మోసెసగ మరియు త్రి డా.రవి రాజ్ కుమార్ జీఓరల్ సర్జన్ గారిచే బహుమతులను ప్రదానం చేసారు.

## జనసేన పార్టీలో పలువురు చేరిక



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: జనసేన పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి బొలిశెట్టి శ్రీనివాస్ చేసే సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పుల్లయగూడెం బీసీ కమ్యూనిటీ గంగిరెడ్ల సంఘానికి చెందిన గంగిరెడ్ల సంఘ రాష్ట్ర కమిటీ మెంబెర్ చింతల కొండయ్య ప్రెసిడెంట్ ఆవుల కొండయ్య, అడ్డగర్ల సురేష్ అధ్యర్యంలో సుమారు వందమంది వైయస్సార్సీపీ కార్యకర్తలు తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గంగిరెడ్ల ఎం బి సి పథకం కింద ఒక్కొక్కరికి 30 వేల రూపాయల లోన్లు ఇచ్చేవారని దాన్ని అమలు చేయడం మానేసి మా బిసిలు అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి కి సిగ్గులేదా అని అడుగుతున్నాను. ఈ ఊరికి రోడ్లు లేవు డ్రైనేజి లు లేవు ఇటువంటి వైస్సార్సీపీ పార్టీని ప్రజలు తెరస్కరిస్తున్నారని జనసేన పార్టీ ని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఎంత దోచుకుంటున్నారో తాడేపల్లిగూడెం ప్రజలే చెబుతున్నారని ఎదురుతెరిగితే కేసులు పెట్టించే ఇటువంటి మనిషి మనకు అవసరమా ఎర్రచందనం, మట్టి, ఇసుక దోచుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని ఇప్పటికైనా ప్రభుత్వాన్ని గద్దె దింపి జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేట గ్రామంలో పల్లేపోరు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు ప్రసాద్ మరియు జగ్గన్నపేట, తాడేపల్లిగూడెం జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

## మున్సిపల్ ఉద్యోగుల నిరసన




ఏలూరు,మేజర్‌న్యూస్ :రాష్ట్ర డిఎంఏ అధికారులు ,ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏలూరు ఆర్.ఆర్ పేట సర్వీస్ రిజర్వాయర్ 2 వద్ద ఉద్యోగ సిబ్బంది నల్ల రిబ్బనులు ధరించి నిరసన తెలిపారు. ఏఐటియుసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ఏఐటీయూసీ కార్యకర్తలు మస్తరు టైంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ.అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నగరపాలక సంస్థలలో పురపాలక సంఘాలలో నగర పంచాయతీలలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగ సిబ్బందికి స్కిల్డ్ సెమీస్కిల్డ్ అన్ స్కిల్డ్ పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందిని గుర్తించి వారికి వేతనాలు పెంచి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి బి నారాయణ రావు జాయింట్ సెక్రెటరీ డి.వెంకటేశ్వరరావు యూనియన్ నాయకులు ఎస్ఎంవి సుబ్బారావు డి అప్పారావు కందుల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు వందనం నిర్వహించిన శ్రీ చైతన్య



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:పురాతనకాలం నుండి తల్లిదండ్రులను గురువులను గౌరవించు కోవడం పూజించు కోవడం సత్కరించు కోవడం అనేవి పరిపాటిగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ శ్రీ చైతన్య యాజమాన్యం తల్లిదండ్రులను పూజిద్దాం అనే ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ముగుస్తున్న సమయంలో తల్లితండ్రులను పిలిచి పాదపూజ చేసి సత్కరించి విద్యార్థులతో తల్లిదండ్రులకు బహుమతులు అందజేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. చిన్నతాడేపల్లి శ్రీ చైతన్య లో పురాతన ఆచారాలను మరిచిపోకుండా భావితరాలకు అందజేసే ఈ కార్యక్రమం ఫ్యామిలీ ఫెస్ట్ అందరికీ ఆదర్శం కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ అన్నారు. ఇటువంటి ఆచారాల వల్ల ఓల్డ్ ఏజ్ హోమ్ లు, వృద్ధ ఆశ్రమాలు కొంతైనా తగ్గుతాయని మానవీయ విలువలు పెంపొందించే ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల డీన్ నాగార్జున సి బ్యాచ్ ఇంచార్జ్ సత్యనారాయణ వ్యాయామ ఉపాధ్యాయులు మాధవ్ మరియు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో తల్లిదండ్రులకు వందనం కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు



పెనుగొండ,మేజర్‌న్యూస్: స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాల విద్యార్థులు మరోసారి జేఈఈమెయిన్స్ జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారని పెనుగొండ భాష్యం ప్రిన్సిపాల్ ఎన్.వి అప్పారావు తెలిపారు. జేఈఈ మెయిన్స్ 2024 సెషన్-1 పరీక్ష ఫలితాలలో కొడమంచిలి గ్రామానికి చెందిన నెక్కంటి రుద్ర సత్యనారాయణ కుమారుడు చిరంజీవి నెక్కంటి నిశాంత్ 99.53 శాతంతో,చినమల్లం గ్రామానికి చెందిన నెక్కంటి.ప్రసాద్ పుత్రిక నెక్కంటి.నవీన 98.34 శాతంతో, ఆచంట గ్రామానికి చెందిన అంజూరి.శ్రీనివాస్ సుపుత్రిక అంజూరి.మోక్షజ్ఞ 96.05 శాతంతో అద్భుతమైన ప్రతిభను కనబరిచారని భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్వి అప్పారావు తెలిపారు. విద్యార్థులు ఇంతటి విజయాన్ని సాధించడానికి కారణమైన తమ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలని అన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల అధినేత చైర్మన్ భాష్యం రామకృష్ణ,సీఈవో భాష్యం హనుమంతరావు, జోనల్ ఇంచార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి,చాంప్స్ ఇంచార్జ్ రాణీ రోజాజీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శిగా రామకృష్ణ నియామకం



కైకలూరు,మేజర్‌న్యూస్ : కైకలూరు మండలం ఆటపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ముదినేపల్లి మండలం గురజ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అడుసుమిల్లి రామకృష్ణ(రాము) ఏలూరు జిల్లా టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా నియమించిన జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు(కె.కె.బాబు) అడుసుమిల్లి రామకృష్ణ (రాము)కి నియామక పత్రాన్ని అందించి శు భాకాంక్షలు తెలియజేశారు.రామకృష్ణమాట్లాడుతూ రాష్ట్రపార్టీ ఆదేను సారం అన్ని కార్యక్రమాల్లో పాల్గొని పార్టీని బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి చలసాని జగన్మోహనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్మెత్స వెంకటేశ్వరరాజు(వెంకట్)ముదినేపల్లిమండల టిడిపి అధ్యక్షులు చళ్ళగుళ్ళ శోభనాద్రి చౌదరి, కైకలూరు మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,వీరాబత్తిన సుధ,పాండు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ స్థలానికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు,మేజర్‌న్యూస్: పట్టణంలో ఎలక్ట్రికల్, ప్లంబర్ వర్తకుల సంఘ భవనానికి అవసరమైన స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తానని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన కార్యాలయంలో మంగళవారం వర్తకులు కలిసి సంఘ భవనానికి స్థలం ఇప్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ సేవా దృక్పథంతో వ్యాపారం చేసే వర్తకులకు సంఘ భవనం అవసరమని, అందుకు రాబోయే టిడిపి జనసేన కూటమి ప్రజా ప్రభుత్వంలో సమకూరుస్తానని హామీ ఇచ్చారు.